హైదరాబాద్ వార్త



# విద్యార్థుల యూనిఫాం నాణ్యత ప్రమాణాలతో ఉండాలి

**-జూన్ రెండు నాటికి పాఠశాలలకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలి**

**-విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల రీఓపెనింగ్ రోజున ప్రతి విద్యార్థి స్కూల్ యూనిఫామ్స్ తో పాఠశాలలకు రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ చంద్రకాంత్ తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 772 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1,03,912 మంది విద్యార్థిని విద్యార్థులకు రెండు జతలు చొప్పున స్కూల్ యూనిఫాంలు నిర్దేశించిన సమయం నాటికి అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ముందుగా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారులు నాణ్యమైన క్లాత్ ను ఏప్రిల్ 3 నుండి 5 వరకు విద్యాశాఖకు అందించాలని సూచించారు. జిల్లాలోని మండలాల వారీగా స్వయం సహాయక సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టేందుకు సంఘాలకు అప్పగించాలని అలాగే విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థి పాఠశాలల రీఓపెనింగ్ రోజున నూతన యూనిఫామ్‌తో వచ్చేలా దుస్తులు అందచేస్తున్నందున అదిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని విద్యా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చార్జీలు రూ. ఒక కోటి 50లక్షలు చెల్లించటం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల దుస్తుల సంఖ్య వివరాలను అందరి వద్ద ఉండాలని అలాగే ఏ ఒక్క విద్యార్థికి కూడా దుస్తులు అందలేదని కంప్లైంట్స్ రావద్దని సూచించారు. పాఠశాలల రీఓపెనింగ్ సమయం ఇంకా రెండు నెలల సమయం ఉన్నందున స్వయం సహాయక నైపుణ్యత గల టైలర్లతో సంఘాలకు యూనిఫామ్ ల కటింగ్, స్టిచ్చింగ్ లపై శిక్షణ ఇప్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో ఆర్ రోహిణి, వివిధ శాఖల సంక్షేమ అధికారులు డిప్యూటీ డిఈఓ లు, డిపిఓ లు, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఉగాది, రంజాన్ వేడుకలు

**-మత సామరస్యాన్ని రక్షించడానికి అధికారుల కట్టుదిట్టమైన చర్యలు : కమిషనర్ సుధీర్ బాబు**

**-ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా వేడుకలు జరుపుకోవాలి**



**నేరెడ్‌మెట్, మార్చి 29,ప్రభాతవార్త :** ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల పై కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసిపిలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎన్నో సున్నితమైన ప్రదేశాలు ఉన్నాయని, ఉగాది, రంజాన్ వేడుకల సమయంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థనల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఇప్పటికే అవసరమైన మేరకు రిజర్వు పోలీసులను కూడా పోలీస్ స్టేషన్ విధులకు కేటాయించడం జరిగింది కాబట్టి వారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. అధికారులు తమ పరిధిలో శాంతి మతసామరస్యానికి కృషి చేస్తున్న మతపెద్దలు మరియు శాంతి కమిటీ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, వారి సహకారంతో వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా తమ పండుగలు జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని, అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లు చేసే సందర్భంలో తగిన సమర్థవంతమైన అధికారులకు విధులు అప్పగించాలని, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళలు పాల్గొనే సామూహిక ప్రార్థనల చోట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మత సామరస్యం కాపాడడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టించే సోషల్ మీడియా పోస్టులు పెట్టే వ్యక్తుల మీద తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి నరసింహా రెడ్డి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సిసిఆర్బి రమేష్, పలువురు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు

**-ఏప్రిల్ 1 నుంచి మెట్రో రైళ్ల సమయం పొడిగింపు**

**-రాత్రి 11 గంటల నుంచి రాత్రి 11.45 గంటలకు అందుబాటులో రైళ్లు**



**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త**

ఉగాది పండుగ వేళ మెట్రో రైలు ప్రయాణికులకు మెట్రో యాజమాన్యం శుభవార్త తెలిపింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సమయాలను పొడిగిసూనత నిర్ణయం తీసుకుంది.మెట్రో రైళ్లు నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి రాత్రి 11.45 గంటల వరకు మెట్రోరైళ్లు నడవనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకే నడుస్తున్నాయి.అంటే టెర్మినల్ స్టేషన్ నుంచి చివరి రైలు ఇకపై రాత్రి 11.45 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే ఈ మారిన వేళలు అమల్లో ఉంటాయని చెప్పారు. టెర్మినల్ స్టేషన్ల నుంచి ఆదివారం మొదటి రైలు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

**విద్యార్థులకు ఇచ్చే ఆఫర్ల పొడగింపు..**

ఏప్రిల్ 2024లో ప్రారంభమైన సూపర్ సేవర్ హాలిడే ఆఫర్, ఆఫ్-పీక్ వేళల్లో స్మార్ట్ కార్డులపై ఇచ్చే తగ్గింపు మార్చి 31తో ముగియనుంది. ఈ ఆఫర్‌తో 20 ట్రిప్పులకు డబ్బులు చెల్లించి 30 ట్రిప్పులు ప్రయాణించేలా అవకాశం కల్పించారు. తాజాగా ఈ ఆఫర్‌ను మరో ఏడాది పొడిగిస్తూ హైదరాబాద్ మెట్రో నిర్ణయం తీసుకుంది. 2026 మార్చి 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని సంస్థ పేర్కొంది.ఈ సందర్భంగా ప్రయాణికుల కోసం టీసవారీ అనే మొబైల్ యాప్‌ను ఎండీ ఎన్వీఎస్ రెడ్డి విడుదల చేశారు.

**ప్రయాణికులకు మెరుగైన సేవలు: ఎన్వీఎస్‌రెడ్డి**

హైదరాబాద్ మెట్రో రైలు, కేవలం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు మాత్రమే కాదని.. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందిస్తామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఇప్పుడు ఈ స్థితికి మెట్రో వచ్చిందని వెల్లడించారు. ఎల్ అండ్ టీ చేపట్టిన ప్రతి ప్రాజెక్టు విజయవంతంగా ముందుకు వెళుతుందని వ్యాఖ్యానించారు. మెట్రో ఫెస్ట్, మెట్రో మెడ్లీ, ఆర్ట్ ఫెస్ట్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను తమ రవాణా వ్యవస్థలో చేర్చడం ద్వారా, ప్రజా రవాణా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి మెట్రో రైలు వస్తుండటంతో ప్రయాణికులు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని ఉద్ఘాటించారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైల్ బ్యాక్ బోన్‌గా ఉందని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.

**మెట్రో రైలులో సౌకర్యవంతమైన ప్రయాణం: సీఈవో కేవీబీ రెడ్డి**

మెట్రో రైలు సౌకర్యవంతమైన ప్రయాణమని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి వ్యాఖ్యానించారు. టీ సవారీ యాప్, ప్రయాణికుల కోసం వెబ్‌సైట్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్ మెట్రోను డిజిటల్‌గా సుసంపన్నమైన రవాణా వ్యవస్థగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో చాలా ఏకో ఫ్రెండ్లీ సిస్టమని తెలిపారు. సాయంత్రం సమయాల్లో చాలా ఎక్కువ రద్దీగా ఉందని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు హైదరాబాద్ మెట్రో రైలు కట్టుబడి ఉందని కేవీబీ రెడ్డి పేర్కొన్నారు.

# జలమండలిని సందర్శించిన ట్రైనీ ఐఎఎస్ బృందం



**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2023 బ్యాచ్‌కి చెందిన ఏడుగురితో కూడిన ట్రైనీ ఐఎఎస్ బృందం జలమండలిని సందర్శించింది. ఒకరోజు ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి విచ్చేసి జలమండలి కార్యకలాపాల గురించి వారు తెలుసుకున్నారు. ఎండి అశోక్ రెడ్డి బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్‌టిపిలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. కోటి 30 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహానగరానికి భారీ పైపు లైన్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్న పద్ధతిని తెలిపారు. దీంతో పాటు నీటి శుద్ధి, వివిధ దశలలో నీటి శుద్ధీకరణ జరిగే ప్రక్రియ, క్లోరినేషన్, తుది దశగా హైదరాబాద్‌కు భారీ మోటర్లతో పంపింగ్ వంటి అంశాల గురించి వివరించారు. నగర ప్రజలకు సుదూర ప్రాంతాల నుంచి సరఫరా చేసే విలువైన నీటిని వృథా చేయకుండా జలమండలి ఎప్పటికప్పుడు చేపట్టే అవగాహన కార్యక్రమాల్ని వివరించారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను వివరించే థీమ్ పార్కును జలమండలి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ థీమ్ పార్కులో భవిష్యత్తు తరాలకు వాన నీటిని ఎలా ఒడిసి పట్టాలో తెలిపే వివిధ పద్ధతుల్ని ఉన్నట్లు వివరించారు. వీటితో పాటు రాబోయే 25 ఏళ్లలో చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ గురించి కూడా తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సమ్మర్ ఆక్షన్ ప్లాన్‌లతో వేసవిలో హైదరాబాద్ నగరంలో తాగునీటి ట్యాంకర్ బుకింగ్ సరళి. డెలివరీ వివరాలతో పాటు గత యేడాదికంటే 60 శాతం పెరిగినా 98 శాతం ట్యాంకర్లను 24 గంటల్లో డెలివరీ చేస్తున్నట్టు వివరించారు.

అలాగే జలమండలి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్ స్పెషల్ డ్రైవ్" కార్యక్రమం గురించి వివరించారు. జలమండలి పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సిబ్బంది, అధికారులు సివరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు రోజూ చేపడుతున్నారని అన్నారు. ఒకవైపు రోజూ వారీగా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుకుంటూనే మరోవైపు స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించిన పనులు చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రోగ్రామ్ లో ఇప్పటిదాకా 24,001 ప్రాంతాల్లో పనులు నిర్వహించారని, అందులో 3,156 కిలో మీటర్ల మేర సివరేజ్ పైపు లైన్, 248.1 లక్షల మ్యాన్ హోళ్లలో డీసిల్టింగ్ పనులు పూర్తి చేశారని వివరించారు. అలాగే ఈ కార్యక్రమం చేపడంవల్ల ఎంసిసి వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు తగ్గినట్టు ఈడి తెలిపారు.

ఈఎన్సీ అండ్ డైరెక్టర్ ఆపరేషన్ 2 వివిఎల్ ప్రవీణ్ కుమార్ జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటితో పాటు ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్ 1, 2 ప్రాజెక్టులు, వంద శాతం మురుగుశుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్స్-1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిజిఎం (పి అండ్ ఏ) మహ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలోని అరోన్ ఆసుపత్రి సీజ్

**నార్సింగి, మార్చి 29 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగిలో ఉన్న అరోన్ ఆసుపత్రిని శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగిలో ఉన్న అరోణ్ ఆసుపత్రి యాజమాన్యం ఆసుపత్రి రెన్యూవల్ కోసం ఫేక్ డాక్యుమెంట్లు ఇచ్చారని గుర్తించి, ఆసుపత్రిని సీజ్ చేశామని వివరించారు. అరోన్ ఆసుపత్రి రెన్యూవల్ కోసం రెంటల్ డీడ్ ఫేక్ డాక్యుమెంట్లు ఇచ్చారని ఆసుపత్రి ఉన్న భవనం యాజమాని ఫిర్యాదు చేశారని, ఈ ఫిర్యాదు ఆధారంగా తాము విచారణ జరిపితే ఫేక్ డాక్యుమెంట్లు సమర్పించినట్లు తేలిందని వివరించారు. ఇలా తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించి మమ్ములను తప్పుదోవ పట్టించాలని చూస్తే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామని డిఎంఅండ్‌హెచ్ఓ ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డాక్టర్ సత్యరత్న, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పూనమ్, నార్సింగి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీధర్, సల్మాన్‌రాజ్, డిఎంహెచ్ఓ సిసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్సింగిలోని అరోన్ ఆసుపత్రిని సీజ్ చేస్తున్న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావ్ దృశ్యం.




## ప్రజావాణి కార్యక్రమం 4వ తేదికి వాయిదా

**బేగంపేట మార్చి 29,ప్రభాతవార్త**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఏప్రిల్ 1 తేదీ (మంగళవారం) నిర్వహించనున్న ప్రజావాణీ కార్యక్రమం ,రంజాన్ పండుగ మరుసటి రోజు కారణంగా 4వతేదీ శుక్రవారానికి వాయిదా వేసారు.ఈ మార్పును దరఖాస్తుదారులు గమనించి ఏప్రిల్ 1తేదీ మంగళవారం కాకుండా ఏప్రిల్ 4వతేదీ శుక్రవారం ప్రజావాణీ కార్యక్రమానికి హాజరు కావాలని ప్రజావాణీ నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు.

# గుడిమల్కాపూర్‌లో గాలిలో కాల్పుల కలకలం

**- ఇద్దరి మధ్య గొడవ**

**-గాలిలో రెండు రౌండ్ల కాల్పులు**

**మెహిదీపట్నం, మార్చి 29, ప్రభాతవార్త :**

గుడిమల్కాపూర్ కింగ్స్ ప్యాలెస్ లో నిర్వహించిన ఆనం మీర్జా ఎక్స్ పో లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని కింగ్స్ ప్యాలెస్ లో గత రెండు రోజులుగా ఎక్స్ పో జరుగుతుండగా శనివారం గడువు ముగియడంతో షాపు యజమానులు సముదాయాలను ఖాళీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎక్స్ పో లో సెంటు షాపును హైమద్ నిర్వహించగా, మరో బొమ్మల షాపును సయ్యద్ హారన్ నిర్వహించారు. వీరి ఇరువురి మధ్య సెంటు బాటిల్ విషయంలో చిన్నపాటి గొడవ జరిగి పెద్దదిగా మారింది. ఇద్దరి గొడవను సముదాయించేందుకు అసియుద్దీన్ హైదర్ ప్రయత్నించగా ఇరువురు వినకపోవడంతో తన వద్ద ఉన్నటువంటి లైసెన్సుడు రివాల్వర్ తో గాలిలో రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. విషయం తెలుసుకున్న కుల్సుంపుర ఏసిపి మునావర్, గుడిమల్కాపూర్ ఇన్ స్పెక్టర్ బైరి రాజు లు సంఘటన స్థలానికి చేరుకొని కాల్పులు జరిపిన అసయుద్దీన్ హైదర్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మెహందీ ఆర్టిస్ట్ ఆత్మహత్య

**అత్తాపూర్ మార్చి29,ప్రభాతవార్త :**

హైదరాబాద్ టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం....అత్తాపూర్ పరిధిలో నివాసం ఉంటున్న మెహందీ ఆర్టిస్ట్ పింకి సంవత్సరం క్రితం అమిష్ లోయా అనే వ్యక్తి తో కోర్టు మ్యారేజ్ చేసుకుంది.శుక్రవారం రాత్రి కుటుంబ కలహాల కారాణంతో చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణం పాల్పడిందని గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా మృతి చెందింది.సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.పింకీ ఆత్మహత్య కు తన భర్త వేధింపులు కారణమా లేదా వేరే ఏమైనా కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు




వార్త పత్రికకు, 29 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

Vivinda

RAJ CLASSIC FOODS LTD.

17-A, Phase IV, IDA Jeedimetla,Hyderabad-500 055. Telangana.

E-mail : rajclass939@gmail.com

www. rajclassicfoods.com

Ph : +91 9391075855, +91 9391014425

Manufacturers of Rice Crispies, Ragi Crispies, Bajra Crispies, Jowar Crispies, Wheat Crispies, all Millet Crispies & All types of Energy Bars




# ప్రజా శ్రేయసే పరమావధిగా.. పేదలపాలిట పెన్నిధి కొలను శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్, మార్చి 29, ప్రభాతవార్త**

ఎవరైనా ఆపద ఉందని తలుపు తడితే చాలు. ఆపద్బాంధవుడిగా నిలుస్తాడు. అన్నా.. అన్ని అర్హతలున్నా సరే తమకు ప్రభుత్వ పథకం రావడం లేదంటే.. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తోడ్పాటునందిస్తారు. అయ్యా. మా గారాల పట్టీని చదివిద్దామంటే ఆర్థిక పరిస్థితులు అనుకూలించడం లేదంటే.. నేనున్నానంటూ ఆర్థిక చేయూతను అందిస్తాడు. మా ఇంటావిడ. ఆస్పత్రిలో ఉంది సారూ, జర మీరే ఆదుకోవాలంటే చాలు సీఎంఆర్ఎఫ్‌కు సిఫారసు చేయడమో.. అంతకంటే ముందుగా తనవంతు ఆర్థిక సాయం అందిస్తూ వారికి భరోసాగా నిలుస్తాడు. ఇక ఏదైనా ఆధ్యాత్మిక కార్యక్రమం అయితే అడగడమే ఆలస్యం.. ముందుండి నడిపిస్తాడు. అదే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేఎస్ఆర్ ట్రస్ట్ అధినేత కొలను శ్రీనివాస్‌రెడ్డి శైలి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అంతిమంగా ప్రజా శ్రేయస్సే పరమావధిగా ముందుకునడిచారు. పేదలపాలిట పెన్నిధిగా నిలిచాడు. ఒకవైపు రాజకీయంగా ప్రజల బాగోగులు చూసుకుంటూనే ప్రభుత్వం తరుపున అందాల్సిన సంక్షేమ పథకాలను అందేలా చేస్తున్నాడు. మరోవైపు కేఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజావసరాలను తీరుస్తూ వారికి అండగా నిలబడుతున్నారు. నిరంతరం ప్రజాక్షేత్రంలోనే.. రాజకీయ కుటుంబ నేపథ్యం అంతగా లేకపోయినా స్వతహాగా రాజకీయాల్లోకి వచ్చి తనకంటూ ఒక ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. బాదాపు మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజా క్షేత్రంలోనే గడుపుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వచ్చారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి మొదలైన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక పదవులను అధిరోహించారు. సతీమణి తేజశ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట సర్పంచ్‌గా గెలిపించుకోవడంతో పాటు గ్రామ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ వచ్చారు. నిజాంపేటలో అభివృద్ధి అంటే ఇదీ అని చేసి చూపించారు. తెలుగు రాష్ట్రాల్లోనే నిజాంపేటకు పేరుప్రఖ్యాతలు వచ్చాయంటే కొలను. తేజశ్రీశ్రీనివాస్ రెడ్డి సర్పంచ్‌గా ఉన్న హయాంలోనేనని స్థానికులు చెబుతుంటారు. ఆ తర్వాత వైఎస్సార్సీపీ నుంచి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి పరాజయం పాలైనప్పటికీ ఏనాడూ ప్రజల క్షేత్రాన్ని విడిచి వెళ్లలేదు. వివిధ పనులపై తన వద్దకు వచ్చేవారికి అండగా నిలబడుతూ వచ్చారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేన్‌గా మారిన తర్వాత జరిగిన ఎన్నికల్లో సతీమణి తేజశ్రీశ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో తనవంతు భాగస్వామ్యం వహిస్తూ వచ్చారు. ఒకవైపు ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తూనే మరోవైపు ప్రజా సంక్షేమంలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. కేఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు... జేఎస్ఆర్ ట్రస్టు నెలకొల్పి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేశారు. పేద విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్లను పంపిణీ చేయడం, ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజుల విషయంలో సహకారం అందించడం, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడం, వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికంగా చేయూతనందించడం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఎన్నో దేవాలయాల జీర్ణోద్ధరణకు ఆయన నడుం బిగించారు. పలు ఆలయాల నిర్మాణంలో కీలకపాత్ర వహించారు. పలు ఆలయాలకు చైర్మన్‌గా, ధర్మకర్తగా వ్యవహరిస్తూ సనాతన ధర్మం పరిరక్షణలో తనవంతు భాగస్వామిగా నిలుస్తున్నారు. అర్చకులకు జీతాలు ఇవ్వడంలో, ధూపదీప నైవేద్యాలకు తనవంతు సహకారం అందిస్తున్నారు. పాఠశాలల అభివృద్ధితో పాటు వాలంటీర్లకు జీతాలు ఇస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు.




## ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

**తెలంగాణ గ్రామ పంచాయతీ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** పదవీ విరమణ పొంది, ఇంకా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న 6,729 మందిని విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని తెలంగాణ గ్రామ పంచాయితీ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. ఈమేరకు శనివారం కవాడిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంతో మంది అధికారులు, పదోన్నతులకై ఎదురుచూసి, తీవ్ర నిరాశకు గురయ్యారని, ముఖ్యమంత్రి, వారి సహచర మంత్రులు తీసుకున్న నిర్ణయంతో వారంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పదవీ విరమణ పొందిన వారిని ఇంటికీ పంపటం ద్వారా నిజాయితీ కలిగిన అధికారులకు ప్రభుత్వం పై ఒక నమ్మకం ఏర్పడుతుందని, వారు తమ బాద్యతను గుర్తెరిగి విశ్వసనీయతతో పనిచేసే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో రుద్రహోమం

**బేగంపేట మార్చి 29,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా దేవస్థానంలో రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబుచేసారు. ఆలయంలోని మండపంలో రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో పాల్గొనేందుకు జంట నగరాల పరిది లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మహాకాళీ అమ్మ వారి ఆలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

## స్వచ్ఛంద సంస్థలు స్ఫూర్తివంతమైన సేవలు అందించాలి

**-ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త**

సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు స్ఫూర్తివంతమైన సేవలు అందించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం విఎస్‌టి చౌరస్తాలో మాత వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిస్వార్థంగా అందించే సేవలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ అధ్యక్షుడు బొమ్మిడి శ్రవ న్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మారం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE XX HON'BLE JUNIOR CIVIL JUDGE, HYDERABAD DISTRICT AT: HYDERABAD**
**O.S. No. 731 OF 2025**

BETWEEN:

1. Smt. B. Padmavathi, W/o Late B. Narsing Rao, Aged about 59 years, Occ.: Home-maker, R/o H. No. 11-1-471, Aghapura, Bhoiguda Kaman, Hyderabad, Telangana - 500 001
2. Smt. Haritha. A, D/o Late B. Narsing Rao, W/o A. Prakash Babu, Aged about 41 Years, Occ: Home-maker, R/o H. No. 4-8-25/1, Himagiri Nagar colony, Near Sai Baba Temple, K.K. Nagar, Phase-2, Gandhamguda, Peerrancheru, APPA, Himayathsagar, K V Ranga Reddy Dist, Telangana - 500 008
3. Sri. B. Abhilash, S/o Late B. Narsing Rao, aged about 40 years, Occ: Pvt. Employee, R/o H. No. 11-1-471, Aghapura, Bhoiguda Kaman, Hyderabad, Telangana - 500 001
4. Smt. B. Saritha, D/o Late B. Narsing Rao, W/o K. Uday Prakash, Occ: Home-maker, aged about 38 years, R/o H. No. 11-1-471, Aghapura, Bhoiguda Kaman, Hyderabad, Telangana - 500 001
5. Smt. B. Suchitha, D/o Late B. Narsing Rao, W/o V. Harish, aged about 37 years, Occ: Pvt Employee, R/o H. No. 11-1-471, Aghapura, Bhoiguda Kaman, Hyderabad, Telangana - 500 001 ...Plaintiffs

And

1. Mandal Revenue Officer, O/o Nampally Mandal Revenue Office, National Highway 9, Public Gardens, Nampally, Hyderabad, Telangana, 500004.
2. All Concerned ...Defendants

To,
All Concerned

**NOTICE TO ALL CONCERNED IN SUIT FOR DECLARATION AS LEGAL HEIRS**

Take Notice that Smt. B. Padmavathi, Smt. Haritha. A, Sri. B. Abhilash, Smt. B. Saritha and, Smt. B. Suchitha the Plaintiffs in OS No. 731/2025 pending before the HON'BLE XX JUNIOR CIVIL JUDGE HYDERABAD DISTRICT, AT: HYDERABAD filed the above Suit seeking a Relief of Declaration to declare the Plaintiffs (Smt. B. Padmavathi, Smt. Haritha. A, Sri. B. Abhilash, Smt. B. Saritha and, Smt. B. Suchitha) as the Legal Heirs of Late Mr. B. Narsing Rao. Take further notice that OS No. 731/2025 stands posted to **24.04.2025 at 10:30 AM** for your appearance either in person or through Counsel on the above said date before the HON'BLE XX JUNIOR CIVIL JUDGE HYDERABAD DISTRICT, AT: HYDERABAD, otherwise the case will be decided as per law. If any person(s) had any objection, he/she/they can come and attend either in person or through their Counsel duly instructed by them on **24.04.2025** before the above said Hon'ble Court without fail. If he/they do(es) not attend the above said Hon'ble Court on that date, the said Suit will be decided in their absence in accordance with law. Hence, this Notice.

**//BY ORDER OF THE HON'BLE COURT//**

**THOMAS GEORGE, P C NIRMALA & MANAV GECIL THOMAS**
**O/o. Thomas George & Associates (Advocates & Solicitors)**
# 174, Satya Nagar Colony, Uppal, Hyderabad- 500039.
**Ph: 09849253977, 9618574425** Website: www.tgalaw.in
**Email Id: manavgecilthomas@gmail.com**




## తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ డిమాండ్

**హైదరాబాద్,మార్చి 29,ప్రభాతవార్త:**

జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ లోక్ నియోజకవర్గాల పునర్ విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. రాష్ట్రం యూనిట్ ప్రస్తుతం ఉన్న ఎంపి స్థానాలలో 2:1 నిష్పత్తి ప్రకారం నియోజకవర్గాలను పెంచాలి" అని తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో చర్చించిన అనంతరమే నియోజకవర్గాల పునర్ విభజనపై తుది నిర్ణయం తీసుకోవాలని సమావేశం కోరింది. ఈమేరకు శనివారం తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ అధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. దీనికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్ కె.యాదవ్ రెడ్డి ఎంపి నియోజకవర్గాల పునర్ విభజనపై వివరాలతో ఒక ముసాయిదా నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో కేవలం జనాభానే కాకుండా జిడిపి, మానవ వనరుల అభివృద్ధి సూచిక, అక్షరాస్యత తదితర అంశాలలో దేశాభివృద్ధికి రాష్ట్రాలు చేస్తున్న కృషిని కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. దేశ జిడిపిలో 36 శాతం వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు 36




శాతం లోక్ సీట్లను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి.వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన లోక్ నియోజకవర్గాల పునర్విభజన చేయడం ద్వారా దక్షిణాదికి సీట్లు తగ్గించి ఉత్తరాదికి సీట్లు పెంచుకోవడం ద్వారా బిజెపి తన రహస్య ఏజెండాను అమలు చేసుకునే కుట్ర దాగి ఉందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఎం.జగన్, నారాయణ, తిప్పర్తి యాదయ్య, ఉపేందర్, పార్వతి, మల్లంగి విజయ్, జావెద్ షరీఫ్, డాక్టర్ లక్ష, మోనిక, దర్శనం రమేష్, ధర్మేందర్ తివారి, ఖాన్, కోడంగల్ శ్రీనివాస్, అజీమ్, పవార్, షబాజ్, సత్యనారాయణ రెడ్డి), ఎం.వేణు సంఘ సేవకులు రాకేష్ తదితరులు ప్రసంగించారు.




## నాట్య కళాకారిణి శ్రేయషికి 'ఉగాది బాల పురస్కారం' ప్రదానం

**సైఫాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:**

శ్రీవైష్ణవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బోగ్గులకుంట లోని తెలంగాణ సారస్వతి పరిషత్‌లో శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అద్భుతంగా నాట్యం చేసిన ఎం.శ్రేయషికి ముఖ్య అతిథులు పాల్గొన్న ప్రముఖులు ఆమెకు ఉగాది బాల పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.



ఉగాది బాల పురస్కారాన్ని అందుకుంటున్న శ్రేయషి

## పేదల వైద్య సేవలకు సహకారం: పద్మారావు గౌడ్



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న పద్మారావుగౌడ్

**సికింద్రాబాద్, మార్చి 29 ప్రభాతవార్తః**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) ను నిరుపేదల వైద్యా నికి ఉపకరించేలా కృషి చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 60 మంది రోగులకు రూ.25 లక్షల విలువజే సే సీ.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా మంజురైన చెక్కులను సితాఫలమండీలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ శనివారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్య వసర సందర్భాల్లో సితాఫలమండీలోని తమ కార్యాలయాన్ని సంప్ర దించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పి స్తున్నాని పేర్కొన్నారు. కార్పొరేటర్లు సామల హేమ, శైలజ, సునీత, ప్రసన్న లక్ష్మీ, బీ.ఆర్.ఎస్. నేతలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR**
**O.S.No. 205 of 2025**

BETWEEN:
**P. Kalamma & others** **...Plaintiffs**

A N D

**1. Tahasildar,**
Abdullapurmet ( M )
Ranga Reddy District
**2. All concerned** **...Defendants**

To,
**All Concerned** **...Defendants**

**N O T I C E**

All the general public are here by informed that the above named plaintiffs filed the above suit to declare them as the Legal heirs of late Poreddy Janga Reddy S/o. Poreddy Penta Reddy . The said suit stands posted to **22.04.2025 at 10.30 A.M.** for objections/ Claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.

// By Order of the Court//

**M/s. P. SRIDHAR**
**K. LAVANYA**
**ADVOCATES**
11-13-43, Road No.1,
Alakapuri Colony,
HYDERABAD
**Cell: 9848944637**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **Mr. Aenugu Mohan Reddy,** S/o. Mr. Aenugu Chandra Reddy, R/o. House No.1-45, Nadergul Village, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana - 501510, is the owner of Plot No.361, admeasuring 233 Sq.yds., in Survey Nos. 45 Part, 46 Part, 49 Part and 55 Part, situated at Nadergul Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District., havingacquired the same vide Registered Sale Deed bearing document No. 6087/2001, dt. 18.08.2001 from Mr. B. Prabhavathi. My client submits that while travelling from Secunderabad to Saroornagar my client lost the cover carrying original link documents and has lost the original link Registered Sale Deeds bearing document No. 10890/1991, dt.25.010.1991 and 4158/1998, dt.10.08.1998 pertinent to Mr. Vinay Vir & Mrs. SeetaYudvir.
If any person/persons,has found and deals with the above said property in lieu of the lost of original link document or finds/has found the said documents or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

**Mr. Aila Komaraiah**
**Advocate**
# Flat No.407, Kalyan Plaza Apartment Rukminipuri Colony, Sharada Bustop, A.S.Rao Nagar, Kapra - 500062, Medchal - Malkajgiri District, Telangana.
**Mobile -9849463287**
**Email ID: komaraiah.ak@gmail.com**










## విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు

**-ఎస్ఈ సోమిరెడ్డి**



సమావేశంలో పాల్గొన్న సౌత్ జోన్ సర్కిల్ టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సోమిరెడ్డి, చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్, టెక్నికల్ డిఈ కె.రాంబాబు

**చార్మినార్, మార్చి 29 ప్రభాతవార్త :** పాతనగరంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని, వినియోగదారులకు ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని టిఎస్ఎస్‌పిడిసిఎల్ సౌత్ సర్కిల్ ఎస్ఈ సోమిరెడ్డి అన్నారు. వేసవితో పాటు రంజాన్, ఉగాది పండుగ సందర్భంగా ఆయన పలువురు విద్యుత్ శాఖాధికారులతో కలిసి పాతబస్తీలోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. పాతనగరంలోని విద్యుత్ అధికారులతో కలిసి చార్మినార్ సిబిడి కార్యాలయంలో సమావేశమై విద్యుత్ సరఫరా విషయంతో పాటు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంతో పాటు రంజాన్ మాసం, ఉగాది పండుగను పురస్కరించుకుని పాతనగరంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు. ఇరవై కోట్ల రూపాయాలతో చార్మినార్ డివిజన్ విద్యుత్ కార్యాలయాల పరిధిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచటం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రజలు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై స్థానిక అధికారుల కు ఫోన్ చేస్తే వెంటనే పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. ఈసమావేశంలో చార్మినార్ డిఇ ఎం.శ్రీ ధర్, టెక్నికల్ డిఈ కె.రాంబాబు, చార్మినార్ ఎడిఇ మక్సూద్, చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్, కాంట్రాక్లర్లు మహ్మద్ అయూబ్ ఖాన్, మహ్మద్ సోహెబ్‌లు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు


తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్

**ముషీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** పార్టీ స్థాపించిన కొన్ని నెలల్లోనే అధికారం చేపట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, ప్రపంచ చరిత్రలోనే పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారంలోకి తెచ్చిన ఘతన ఎన్టీఆర్‌కే దక్కిందని తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ కొనియాడారు. శనివారం తెలుగుదేశం 43వ ఆవిర్భావ వేడుకలు లోయర్‌ట్యాంక్ బండ్‌లోని జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా హాజరై అరవింద్‌కుమార్‌గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, ఎం.రాజు, ఝాన్సీ, ప్రమీల, మహానంది, గండికోట విజయ్, సి.విఠల్, పరశురాం, భానుప్రకాష్, కిరణ్, సత్యనారాయణ, అడ్డగుట్ట విజయ్, అమ్మినాయుడు, ప్రదీప్‌గౌడ్, శ్యాంసుందర్, ప్రవీణ్, తడక వినోద్, ఎండి సలీమ్, రమాదాసు, జగదీష్‌గౌడ్, సాయి, ధనరాజ్, శుక్రవేది పాల్గొన్నారు.

## బండ్లగూడ కార్పొరేషన్ 2025-26 బడ్జెట్ రూ.153.90కోట్లు

### - ఆమోదం తెలిపిన ప్రత్యేక అధికారి, కమిషనర్, అధికారుల బృందం



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీధర్ దృశ్యం.

**నార్సింగి, మార్చి 29 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ 2025-26.వ, ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ రూ.153.90కోట్లకు ప్రత్యేక అధికారి పి.శ్రీధర్, కమీషనర్ శరత్‌చంద్ర, ఇతర అధికారుల బృందం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. శనివారం కార్పోరేషన్ కార్యాలయంలో బడ్జెట్‌పై అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి, కమీషనర్లు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ కార్పోరేషన్‌ను అన్ని రంగాలలో రంగారెడ్డి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళికబద్దంగా పని చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మౌళిక వసతుల కల్పనకు తొలి ప్రాధా న్యతనిస్తున్నామని వివరించారు. వార్డు అధికారులు నిత్యం ఫీల్డులో ఉండాలని, ఆ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ఆస్థి పన్ను వసూళ్ల వందశాతం పూర్తి చేసేందుకు బిల్ కలెక్టర్లు మరింత ఉత్సాహంతో పని చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. సమిష్టితత్వం వల్లనే సత్ఫలితాలను సాధిస్తామని తెలిపారు. నెలసరి జీతాల కోసం రూ.8.21.కోట్లు, పారిశుద్య నిర్వాహణకు రూ.15.76కోట్లు, విద్యుత్ బిల్లులకు రూ.3.88కోట్లు, ఇంజనీరింగ్ విభాగంలో అభివృద్ధి పనులకు రూ.23.57కోట్లు, సాధారణ పరిపాలన విభాగంలో ఖర్చులకు రూ.3.56కోట్లు, టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఖర్చులకు రూ.41లక్షలు, 1/3 వంతు నిధుల మిగుల వ్యయం రూ.4.35కోట్లు, ప్రజల సౌక ర్యాల ఖర్చులు రూ.6.83కోట్లు, వార్డుల వారీగా వివిధ అభివృద్ధి పనుల ఖర్చులు రూ.79.55కోట్లు కేటాయించినట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ యాదయ్య, అన్ని సెక్షన్ల అధికారులు, అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ కాలనీలో ఇఫ్తార్ విందు


మసీదు పెద్దలతో విఫ్తార్ విందులో పాల్గొన్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

**తార్నాక, మార్చి 29 ప్రభాతవార్త :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ పరిధి, ఓల్డ్ మల్లాపూర్ లోని జమా మస్జిద్, అశోక్ నగర్ కాలనీలోని ఉస్మాన్ ఏ ఘని మస్జీద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు రెహ్మాన్ అలీ, ఇర్ఫాన్ ఖాన్, జహంగీర్, ఎండి జాకీర్ అలీ, చాంద్ బాషా, ఎండి హాఫీజ్, బాసిత్, సయ్యద్ ఉమర్, స్థానిక నాయకులు తండా వాసు గౌడ్, ఉస్మాన్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి


గాస్‌మండీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ఫోక్సో యాక్ట్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం.

**బేగంపేట మార్చి 29,ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని, మహంకాళీ ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం విద్యార్థులకు వివరించారు. శనివారం సికింద్రాబాద్ గాస్‌మండీలోని ప్రభుత్వ పాఠశాలలో ఈవ్‌టీజింగ్, ఫోక్సో చట్టం, సైబర్‌నేరం, ట్రాఫిక్ నియమాలు మరియూ నిబంధనలు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ పరుశురాం మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, నేటి తరం విద్యార్థులు కఠిన శ్రమతో విద్యనభ్యసించి మంచి సమాజాన్ని నిర్మించాలన్నారు. నేడు సైబర్ నేరాలకు పాల్పడే వారి సంఖ్య పెరుగుతుందిని, నేరగాళ్లు ఏవిధంగా ప్రజలను మోసం చేసి వారి నుంచి పైసలు దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారిపై అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అలాగే ఫోక్సో చట్టం గురించి ఇన్స్‌పెక్టర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కల్పన, శ్రీనివాసరెడ్డి, బాలాజీ, ఎస్సై వెంకటేశ్వర్లు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులు ఇవ్వాలి : కార్పొరేటర్


సివిల్ సప్లై అధికారికి ధరఖాస్తులు అందచేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**గన్‌ఫౌండ్రి, మార్చి 29ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆదేశాల మేరకు రేషన్ కార్డులు లేని ధరఖాస్తు దారులకు వెంటనే విచారణ జరిపి కొత్త రేషన్‌కార్డులను ఇవ్వాలని సివిల్ సప్లై సర్కిల్ 4 అధికారి పుష్పలతకు స్థానిక కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నాంపల్లిలోని సివిల్ సప్లై అధికారి కార్యాలయంలో కలిసి ఆయన రేషన్ కార్డులు లేని కుటుంబాలకు చెందిన 100 ధరఖాస్తులను అందచేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు, కట్టప్ప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పథకం పేదలకు వరం


లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న రంగరాయ ప్రసాద్

**నిజాంపేట్, మార్చి 29, ప్రభాతవార్త**

సీఎం సహాయ నిధి పథకం పేదలకు వరమని, నిరుపేదల వైద్య సహాయూనికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుందని రంగరాయ ప్రసాద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే విప్ కేపీ వివేకానంద ఆదేశాల మేరకు నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న బీవీవీ సత్యనారాయణకి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.1,20,000 ఆర్థిర సహాయాన్ని శనివారం ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు సంక్షేమ ఫలాలు అందిపుచ్చుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సాంబశివారెడ్డి, కురుమూర్తి, రవీందర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.































## పేద ప్రజల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే బలాల



రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ సలాం షాహిద్ తదితరులు

**మలక్ పేట ,మార్చి 29, ప్రభాతవార్త:**
పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చంచల్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్యఅతిథిగా హాజరై చావుని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ తో కలిసి ప్రజలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. పండుగలతో ప్రజల మధ్య స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి: లచ్చిరెడ్డి



సి.సి.రోడ్డు నిర్మాణపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. మార్చి. 29. ప్రభాతవార్త :** అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని బి.యన్.రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సాయి గార్డెన్స్ లో 14 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి.రోడ్డు పనులను డి. ఈ.దామోదర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సి.సి.రోడ్డు నిర్మాణపు పనుల్లో నాణ్యత పాటించి, త్వరితగతిన కాలనీవాసులకు అందుబాటులో కి తీసుకురావాలన్నారు. దశల వారిగా కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టి, సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎల్లవేళలా కాలనీవాసుల కు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి దేవి రాజ్ కుమార్ కాలనీ అధ్యక్షుడు డాక్టర్. గన్నా, భ్రమరాంబ ,ఓం ప్రకాశ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: రాజ్ కుమార్ రెడ్డి



మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న రాజ్ కుమార్ రెడ్డి.

**వనస్థలిపురం. మార్చి. 29. ప్రభాతవార్త :**
మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉగాది పండుగను పురస్కరించుకుని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సాగర్ కాంప్లెక్స్ కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో, హైదరాబాద్, తదతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను, చీరలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని మహిళా పారిశుద్ధ్య కార్మికులు అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సేవారంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ, అధిక సంఖ్యలో మహిళా పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం



**నేరేడ్ మెట్ మార్చి 29ప్రభాతవార్త**
తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని టిడిపి సీనియర్ నాయకులు బత్తిని నరసింహ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో మాల్కాజిగిరి నియోజికవర్గం, మోలాలీ డివిజన్‌లో బత్తిని నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పాత సఫిల్‌గూడ దర్గా, మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి ఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షులు రామ్ మోహన్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని నరసింహ గౌడ్, చింతల నరేష్ ముదిరాజ్, ప్రణయ్ చంద్ర, వెంకటరమణ, బాలరాజ్ యాదవ్, అంజిరెడ్డి, డా. కృష్ణ, జీలా రాములు, రమణయ్య, పరమేశ్, మోలాలీ, అన్వేష్, అవినాష్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బాబు శ్రీనివాస్

**మలక్ పేట ,మార్చి 29, ప్రభాతవార్త :** కుల ధ్రువీకరణ పత్రాల జారీలో అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మలక్ పేట నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డిని కలిసి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ పేట మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఓ అధికారి అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు,పాల్గొన్నారు.

## జల సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలి : కార్పొరేటర్ సుజాత నాయక్



**హస్తినాపురం, మార్చి 22,ప్రభాతవార్త :**
ప్రపంచ నీటి దినం సందర్భంగా వారం రోజులపాటు నీటి దినోత్స వాలు జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హస్తినాపురం ఆర్ కె ఆర్ ఎంక్లేవ్ లో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మరియు జలమండలి మేనేజర్ సత్యనారాయణ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ టి సురేందర్ పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సిటిజన్స్, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంకుడు గుంతను పునరుద్ధరింప జేసి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇసుకను పోయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ ర్యాలీని ప్రారంభించగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ఇంకుడు గుంతలు నిర్మిద్దాం వర్షపు నీటిని ఒడిసి పడుదాం నీటి వృధా అరికడదాం అని నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి టిఓ నర్సింగ్ రావు, అఖిల్, కాలనీవాసులు పి జంగారెడ్డి సెక్రటరీ, కొండల్ ట్రెజరర్, కిరణ్ కుమార్, లింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రాజు, టెక్కీ రైడ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, రామచంద్ర వర్ధన్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలను మోసం చేసిన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు

### -చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



బిజెపి రిలే నిరాహార దీక్షల శిబిరంలో ప్రసంగిస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. పక్కన మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు వేసిన గెలిపించిన ప్రజలను కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు మోసం చేశాయనీ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని దిశాలా తీశాయని చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెడితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా గ్యారెంటీల హామీలిచ్చి ప్రభుత్వ భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నదని ఆయన విమర్శించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులపై బిజెపి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు అమృత్ మిషన్ నిధులు కేంద్రం ఇస్తున్నదని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ద్రోహం చేశాయనీ రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు వచ్చినా ఇక బిజెపి పార్టీయే గెలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**పెరిగిన పన్నుల విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తా..**
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన పన్నుల విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎంపి కొండా కార్పొరేషన్ ప్రజలకు హామీనిచ్చారు. సిఎం లేఖ రాస్తాననీ అవసరమైతే కలుస్తానని ఆయన స్పష్టం చేశారు. కాగా కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌లతో పాటు సీనియర్ నేతలు, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ తదితరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించిన చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజి ఆచారి, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్, అఖిల భారత కిసాన్‌మోర్చా కార్యదర్శి పాపయ్యగౌడ్, రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డిలు సంఫీుభావం తెలిపారు. ఈ శిబిరంలో మహేశ్వరం అసెంబ్లీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు. మూడవ రోజు నిరాహార దీక్షలు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహ, కోదూరు సోమేశ్వర్, సూల ప్రభాకర్, కొంద్రు గౌరి శంకర్, నీలారవి నాయక్, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, విజయలక్ష్మి రాజు, మమత, అర్పితా రాధాకృష్ణ, మద్ది రాజశేఖర్‌రెడ్డి, రజనీ రాజ్‌పుత్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, విక్కీ సాగర్, శ్రీను నాయక్, మల్లేష్, ప్రమోద్, కార్తీక్, యాదగిరి యాదవ్, చెవ్వ శ్రవణ్, ఇంద్రావత్ రవిలు చేశారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు: మల్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, నాయకులు

**హయత్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని తారా కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని... హిందూ ముస్లీంలు సోదర భావంతో అన్ని పండుగలను కలిసి కట్టుగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్, తుర్కయాంజాల్ కమిషనర్లు సుదర్శన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ధన్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** డివిజన్ సంపూర్ణ అభివృద్ధి కోసం కృషిచేస్తున్నామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్‌బ్యాంక్ కాలనీలో పర్యటించిన ఆయన కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో లేదని, దీంతో మురుగు సమస్య నెలకొందని సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సాధ్యమయినంత త్వరలో పని పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సభ్యులు గాలయ్యగౌడ్, సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఘనంగా బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వార్షికోత్సవం



విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లోనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, యాతం పవన్, సుక్క శివకుమార్, భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రామిడి రాంరెడ్డి, పెద్దబావి మహేందర్‌రెడ్డి, కర్రె బల్వంత్, జెనిగె శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, రేవతి, జ్యోతి, నర్సింహరాజు, రామరాజు, కిరణ్మయి, నర్సింహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



కార్యక్రమానికి హాజరైన నారాయణ ఎజిఎం రవీంద్రబాబు

**సరూర్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:**
మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో ఈ-కిడ్స్ విద్యార్థులకు శనివారం స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సి) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల అధినేత్రి పి.రమాదేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల ప్రతిభ, అభ్యాసం, పురోగతిపై సమీక్ష జరిపారు. సమీక్ష అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం సందర్భంగా నారాయణ ఎజిఎం రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను చక్కగా వివరించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ బాబ్జి మాట్లాడుతూ విద్యార్థుల మనస్సుకు హత్తుకునే విధంగా విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీన, కో-ఆర్డినేటర్లు సృజన్ రాథోడ్, ప్రియాంక, వాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు తగ్గించాలని సిడిఎంఎకు బిఆర్ఎస్ వినతి



సిడిఎంకు వినతి పత్రం సమర్పించిన కామేష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు

**సరూర్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నుల తగ్గించాలని కోరుతూ శనివారం కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి సిడిఎంఎకు ఒక వినతి పత్రం సమర్పించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు వారు సిడిఎంఎ శ్రీదేవిని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్‌రెడ్డి మాట్లాడుతూ గత ఫిబ్రవరిలోనే సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి లేఖ పంపారనీ దానికి అనుగుణంగా వివరాలు పంపమని సిడిఎంఎ నుండి మీర్‌పేట్ కమీషనర్‌కు ఉత్తర్వులు వచ్చాయని వివరించారు. త్వరలో ప్రజలు ఇంటి పన్నుల సమస్య తీరనుందని కామేష్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ యాదవ్, సిద్దాల పద్మ అంజయ్య, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్, ఎం.ఎ.రజాక్, జె.శ్రీనివాస్ నాయక్, లలితా జగన్, పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, జమాల్‌పూర్ సునీత బాలరాజ్, పాలపర్తి విజయలక్ష్మి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శశిపాల్‌రెడ్డి, సిరూర్ బాలరాజ్, జగాల్‌రెడ్డి, హాము నాయక్, దయానంద్ ముదిరాజ్, అవినాశ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

## ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి:చింతల



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అరుణాసురేందర్‌యాదవ్, యాదయ్య

**ఎల్.బి.నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** ప్రతి నీటిబొట్టు సంరక్షించిన సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రపంచం నీటి దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస్‌నగర్‌కాలనీ (విశాలాంధ్ర కాలనీ) వాసులు ఏర్పాటుచేసిన ప్రపంచం నీటి దినోత్సవానికి కార్యక్రమానికి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీటివృధాను అరికట్టే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ నీటి దినం 2025 యొక్క థీమ్ హిమానీనదం సంరక్షణ, హిమానీనదాలు జీవితానికి కీలకం అని, తాగునీరు, వ్యవసాయం, పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు వాటి కరిగే నీరు అవసరం అన్నారు. వేగంగా కరిగే హిమానీనదాలు ప్రజలు, గ్రహం మీద తీవ్ర ప్రభావాలతో, నీటి ప్రవాహాలకు అనిశ్చితికి కారణమవుతున్నాయన్నారు. కార్బన్ ఉద్గారాలలో ప్రపంచ తగ్గింపులు, తగ్గిపోతున్న హిమానీనదాలకు అనుగుణంగా స్థానిక వ్యూహాలు అవసరం అన్నారు. ప్రపంచ నీటి దినం వాతావరణ మార్పులను ప్రపంచ నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి మన ప్రణాళికల యొక్క ప్రధానమైన హిమానీనద సంరక్షణను ఉంచడానికి మనమందరము కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్ తిప్పర్తి యాదయ్య, జైపాల్‌రెడ్డి, ఈ.యాదయ్య, నాగబ్రహ్మాచారి, జలమండలి మేనేజర్ రాజు, సత్యనారాయణ, జనార్దన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



కాలనీవాసులతో మాట్లాడుతున్న రంగ నరసింహ గుప్తా

**ఎల్.బి.నగర్, మార్చి 29 ప్రభాతవార్త:**
డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్త పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ ద్వారకానగర్ రోడ్‌నెంబర్ 7లో డ్రైనేజీ సమస్య ఉన్న విషయం తెలుసుకొని కార్పొరేటర్ శనివారం స్థానికులతో మాట్లాడారు. వెంటనే జలమండలి డీజీఎం రవివర్మ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. 14 మీటర్ల డ్రైనేజీలైన్ మెయిన్ ట్రంక్‌లైన్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్స్పెక్టర్ సురేందర్, ఇంచార్జి శ్రీకాంత్, కాలనీపెద్దలు నారాయణరావు, శంకర్, బీజేపీ నాయకులు నవీన్‌యాదవ్, పవన్, నాగరాజు పాల్గొన్నారు.

## నాచారం లో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**నాచారం, మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాచారం రాఘవేంద్రనగర్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ హడ్‌హక్ కమిటీ సభ్యులు కనకమేడల రాంబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని జాన్సన్ స్కూల్ వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో జరిగిన వేడుకల సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి దివంగత ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను రాంబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్కు జోహార్లు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర నాయకులు అంజయ్య గౌడ్, ఎంవీ చారి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ నగర్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్

**నాచారం, మార్చి 29 ప్రభాతవార్త :**
మల్లాపూర్ 5వ డివిజన్ దుర్గ నగర్‌లోని మసీద్‌లో ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ఇఫ్తార్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, నాయకులు శిబి సుదర్శన్, కోయగూర బాలరాజ్, నెమలి అనిల్, ముజీబ్, ఫాస్సిద్దీన్, జాఫ్ఫార్, పార్వతలు, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్, జానీ భాయ్, నందు లాల్, జయంత్, వినేష్, మని, సాయి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బస్తీ దవాఖానాలలో సౌకర్యాలు కల్పించాలి : కార్పొరేటర్

**రామంతాపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని బస్తీ దవాఖానాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి శనివారం ఆరోగ్యశాఖ కమిషనర్ కన్నన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ రామంతాపూర్ రాజేంద్రనగర్ కమిటిహాల్‌లో బస్తీ దవాఖానా పనులు దాదాపు పూర్తి అయ్యిందని, వెంటనే బస్తీ దవాఖానా ప్రారంభించాలని కోరారు. డివిజన్‌లో బస్తీ దవాఖానాలో డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండడం లేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ కన్నన్ మాట్లాడుతూ కొత్త బస్తీ దవాఖానాలను మంజూరు చేస్తామని, డాక్టర్లు, వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు పెడుతామని తెలిపారు.

## నేటి అవసరాలకు తగ్గట్లుగా యుజిడి నిర్మాణం



యుజిడి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో చేపడుతున్న 650 డయా సివరేజి పైపులైన్ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ నేటి అవసరాలకు తగ్గట్లుగా సివరేజి పైపులైన్ పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, హెచ్ఎండబ్లుఎస్ మేనేజర్ రమ్య భారతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## హౌజింగ్ బోర్డు కాలనీలో చెట్ల కొమ్మల తొలగింపు



చెట్ల కొమ్మల తొలగింపును పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** రాబోయే శ్రీరామనవమి పండుగ సందర్భంగా సైదాబాద్ డివిజన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో చెట్ల కొమ్మల తొలగింపు పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు. రథోత్సవం జరిగే రోడ్లలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను హార్టికల్చర్ సిబ్బందిచే తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జగదీశ్వర్ రావు, హార్టికల్చర్ సూపర్‌వైజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. భూలక్ష్మి మాత దేవాలయం వద్ద రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదులు రావడంతో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ సంబంధిత సిబ్బందిని పిలిపించి మట్టి కుప్పలు తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో రాజారాం, దిలీప్, రవి, శ్రీరామ్, సుభాష్, హరి పాల్గొన్నారు.

### పాదయాత్ర పూర్తి చేసి నగరానికి చేరుకున్న బాలకృష్ణ గురుస్వామి

**సైదాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గో మాతను రక్షించాలని కోరుతూ అఖిల భారత గో సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 14 రాష్ట్రాలు, 4900 కిలో మీటర్లు, 180 రోజులు పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి నగరానికి చేరుకున్న సందర్భంగా చంపాపేట భారత్ గార్డెన్స్ నుంచి లక్ష్మీనగర్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. బాలకృష్ణ గురుస్వామి, గోమాతతో కలసి స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత, భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వీరేంద్రబాబులు ర్యాలీలో పాల్గొన్నారు.

## కాల బైరవస్వామి ఆలయంలో ఎంపి, ఎమ్మెల్యే పూజలు



ఉప్పల్ కాల బైరవస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపి ఈటల, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 29 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లోని శ్రీ కాల బైరవ ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ కాల బైరవ స్వామి దయతో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తులకు వివిధ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆలయం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ



ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 29 ప్రభాతవార్త :** రంజాన్ పండుగను ప్రజలు సుఖ సంతోషాలతో చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం రంజాన్ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌లకు చెందిన ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండగ సందర్భంగా తన సొంత నిధులతో ముస్లిం సోదరులకు కానుకలు అందజేసినట్లు తెలిపారు. అన్ని డివిజన్‌లోని మసీదులకు చెందిన ఇమామ్‌లు, మౌజంలకు బట్టలు అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మసీదులలో ముస్లిం సోదరులకు రంజాన్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, ముస్లిం, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## శేషసాయినగర్‌లో ఉచిత వైద్య శిబిరం : రజితరెడ్డి



శేషసాయినగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 29 ప్రభాతవార్త :** నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ శేష సాయినగర్ కాలనీలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు ఎం.మోహన్‌రెడ్డి, నర్సయ్య, బీమానాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, ప్రశాంత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, యాదవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, హనుమంతరావు, హనుమంతు, రఘు, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.